తేదీ: సెప్టెంబర్ 26, 2017

**సెక్షన్ 35 A బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949,**

**(కో-ఆపరేటివ్ సొసైటీలకు వర్తించేమేరకు) క్రింద నిర్దేశాలు -**

**ది ఆర్ ఎస్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లి., ముంబై, మహారాష్ట్ర**

జూన్ 24, 2015 తేదీన జారీ చేసిన ఆదేశాలద్వారా, ది ఆర్ ఎస్ కో-ఆపరేటివ్ బ్యాంక్, ముంబై, మహారాష్ట్ర, జూన్ 26, 2015 పనిముగింపు వేళలనుండి, నిర్దేశాల పరిధిలోకి తేబడింది. ఈ నిర్దేశాల కాలపరిమితి, తదుపరి జారీచేసిన ఆదేశాల ద్వారా సవరించబడి/ పొడిగించబడుతూవచ్చింది. చివరిగా, మార్చ్ 20, 2017 తేదీ ఆదేశం ద్వారా వీటి అమలు కాలం, సెప్టెంబర్ 25, 2017 వరకు పొడిగించబడింది.

ది ఆర్ ఎస్ కో-ఆపరేటివ్ బ్యాంక్‌కు జూన్ 24, 2015 తేదీన జారీచేయబడి, తదుపరి ఎప్పటికప్పుడు సవరించబడుతూవచ్చిన నిర్దేశాల కాలపరిమితి, సెప్టెంబర్ 20, 2017 తేదీన జారీచేసిన ఆదేశంద్వారా, మరొక నాలుగు నెలలపాటు (అనగా సెప్టెంబర్ 26, 2017 నుండి జనవరి 25, 2018 వరకు) సవరణలకు లోబడి, పొడిగించబడినదని, ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయడమైనది.

సెప్టెంబర్ 20, 2017న జారీచేసిన ఆదేశాల ప్రతి, ప్రజల సమాచారంకోసం, ది ఆర్ ఎస్ కో-ఆపరేటివ్ బ్యాంక్ ఆవరణలో ప్రదర్శించబడినది. రిజర్వ్ బ్యాంక్, పైన తెలిపిన సవరణలు చేసినంత మాత్రాన, బ్యాంక్ యొక్క ఆర్థిక స్థితి మెరుగుపడిందని, భావించరాదు.

**అజిత్ ప్రసాద్**

**అసిస్టెంట్ అడ్వైజర్**

**పత్రికా ప్రకటన: 2017-2018/840**